క్లుప్తంగా

బోర్‌వెల్‌కు శంకుస్థాపన



బోర్‌వెల్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ

పెదపాడు: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బోర్‌వెల్‌లను నిర్మిస్తున్నట్టు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు పాలకేంద్రం సమీపంలో ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకు వద్ద జలజీవన్ మిషన్ నిధులతో బోర్‌వెల్‌కు, పైపులైన్ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, సర్పంచ్ కొత్తూరి జీవనకుమారి, మండల ఉపాధ్యక్షురాలు రెడ్డి స్వర్ణకుమారి ఎంపీటీసీ కర్రె మరియమ్మ, కొత్తూరి విమలరావు పాల్గొన్నారు.

ఆడబిడ్డల రక్షణ అందరి బాధ్యత

గణపవరం: ఆడపిల్లలు ధైర్యంగా ఇతరులపై ఆధారపడకుండా ఆత్మవిశ్వాసంతో బతకాలని పలువురు అన్నారు. శుక్రవారం గణపవరంలో ఇండియన్ డిజిటల్ స్కూలు విద్యార్థినులు దేశ వ్యాప్తంగా ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులకు నిరసనగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పోలీస్ ఐలెండ్ వద్ద మూడు రోడ్ల కూడలిలో ఆడబిడ్డల రక్షణ అందరి బాధ్యత, సేవ్ గరల్స్ అంటూ నినాదాలు చేశారు. ప్రతి మహిళా దిశ యాప్‌ను తమ సెల్‌ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

పెదపాడు: మధ్యాహ్న భోజన శాల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి తెలిపారు. పెదపాడు మండలం వసంతవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పదార్థాలను పరిశీలించి రుచి చూసారు. నాణ్యమైన గుడ్లను, ఆకుకూరలు, కూరగాయలను వినియోగించాలన్నారు. ఈకార్యక్రమంలో పెదపాడు తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఎంఈఓ డీవీ రమణ, సర్పంచ్ చింతల రమాభారతి, ఎంపీటీసీ కలపాల ఆదిలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు కొండపల్లి శ్రీరామ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

దెందులూరు: చల్లచింతలపూడిలో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ శుక్రవారం శంకుస్థాపన చేశారు. వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని మాట్లాడుతూ గ్రామస్తుల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రాధాన్యతాక్రమంలో రోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకున్నారన్నారు. చల్ల చింతలపూడిలో రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు సర్పంచ్, ఉపసర్పంచ్ కమ్మ నాగు, వార్డు మెంబర్లు కృతజ్ఞతలు తెలిపారు.

15 నుంచి గ్రంథాలయాల్లో 'చదవడం మాకిష్టం'

భీమడోలు: భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయంలో ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రంథపాలకులు కె.శ్రీనివాస్, డీఎస్‌బీ అమర్‌నాథ్, జి.నాగమణి శుక్రవారం తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు ఆదేశాల మేరకు ప్రతి రోజు ఉదయం 8 నుంచి 12 గంటలకు గ్రంథాలయాల్లో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తామన్నారు. బాలబాలికలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

సీఐ వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం

భీమడోలు: భీమడోలు సీఐ వి.వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. ఇటీవల బదిలీపై వెళ్లిన భీమడోలు సీఐ వి.వెంకటేశ్వరరావుకు ఘనంగా వీడ్కోలు పలకగా, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ బీబీ రవికుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభకు పోలీస్ కుటుంబాల సభ్యులు పాల్గొని వెంకటేశ్వరరావు దంపతులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. భీమడోలు, ద్వారకాతిరుమల ఎస్సైలు చావా సురేష్‌కుమార్, సుధీర్, పోలీసులు పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న వాహనం సీజ్

పెదపాడు: అక్రమంగా కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న వాహనాన్ని పెదపాడు శుక్రవారం పోలీసులు సీజ్ చేసారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నాయుడుగూడెం శివారు కేపీకే పురం నుంచి నాయుడుగూడెం వెళ్లే రోడ్డు వద్ద కోళ్ల వ్యర్థాల లోడుతో ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. లారీలోని 9 టన్నుల కోళ్ల వ్యర్థాలను ధ్వంసం చేసి సదరు వాహన యజమాని అయిన చెరువు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెదపాడు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం అడుగులు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- గ్రామాల్లో వైద్య శిబిరాలకు విశేష స్పందన

నిడమర్రు: రాష్ట్రం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం క్రొవ్విడిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు అందించడం పేదల ఆరోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలుస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా 345 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన మందులు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు డాక్టర్ కామిల్ జామా , జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, వైఎస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, కోఆప్షన్ సభ్యులు ఎండీ సలీమ్, సర్పంచ్‌లు దాసే ఝాన్సీ, పుప్పాల మెహర్‌కుమార్, ముగ్గళ్ల యాకోబు, ఎంపీటీసీలు ముదునూరి త్రివేణి, ముత్యాల రామసుబ్బారావు, మండల సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, వైస్ సర్పంచ్ ధనుకొండ బుజ్జి, వైసీపీ శ్రేణులు, ధనుండ శ్రీనివాసరావు, సత్యనారాయణ, ధనుకొండ అప్పారావు, వాకమూడి అప్పారావు, కన్నబాబు, ఎండీ ఆలీ, ఎండీ కాలీషా తదితరులున్నారు.

నారాయణపురంలో జగనన్న సురక్ష వైద్యశిబిరం

ఉంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం అని ఉంగుటూరు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మరడ మంగరావు తెలిపారు. శుక్రవారం ఉంగుటూరు నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డా. అహర్, డా. క్రాంతి, డా. శ్రావణరెడ్డి, డా.సుమలత తదితరులు 400 మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఘంటా శ్రీలక్ష్మి పాల్గొని మందులు అందజేశారు. ఎంపీటీసీ బండారు నాగరాజు, నాయకుడు అడపా శ్రీను, సచివాలయ కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, ఎంపీడీవో ప్రేమాన్విత పాల్గొన్నారు.



నిడమర్రు: క్రొవ్విడిలో జగనన్న ఆరోగ్య సురక్ష మందుల కిట్ అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



భీమడోలు: అంబర్‌పేటలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఇంటింటికీ రక్ష...జగనన్న ఆరోగ్య సురక్ష

పెదవేగి : మండలంలోని చక్రాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సర్పంచ్ సింహాద్రి బేబి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి పెదవేగి ఎంపీపీ తాతా రమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్‌ను ఎంపీపీ పరిశీలించి, శిబిరంలో మందుల కిట్లను రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జీవీవీ సత్యనారాయణ, ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ సింహాద్రి బేబి, ఉపసర్పంచ్ సప్పా లక్ష్మీ, సొసైటీ చైర్‌పర్సన్ చెరుకూరి ప్రసాద్, గుత్తా ప్రసాద్, రాజబోయిన దుర్గారావు, బొట్ల రామారావు, వీరమల్లు శ్రీను, ఈడా పసండ్, ఈడా సూర్యరావు, చేను రోశయ్య, బొల్లు లక్ష్మణరావు, ముత్యా ల గణపతి, కట్టా నాగయ్య, మనుబోలు కుమార్‌రాజు, సమ్మెట ప్రసాద్, కొనికళ్ళ దుర్గారావు, మరీదు సత్యనారాయణ, కొనకళ్ళ పుల్లంరాజు, తోంట నాగయ్య, ఎంపీడీవో జి ఆర్ మనోజ్, ఎంఈఓ2 అరుణ్‌కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ పార్వతి, సచివాలయ కార్యదర్శి, డాక్టర్లు మాధవి, భాగ్యశ్రీ, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

పెదపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రజలకు సూచించారు. మండలంలోని వసంతవాడలో జగగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని పరిశీలించారు. క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యన్నారాయణ, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్‌చౌదరి, సర్పంచ్ చింతల రమాభారతి, గోగుంట గ్రామ సర్పంచ్ తుమ్మల గిరిజ, ఎంపీటీసీ కలపాల ఆదిలక్ష్మి , తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, వైద్యులు డాక్టరు చక్రధర్, డాక్టరు పాల్ పాల్గొన్నారు.

అంబర్‌పేటలో జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

భీమడోలు: అంబర్‌పేట సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 400 మందికి వైద్యులు వివిధ పరీక్షలు చేసి వారి ఆరోగ్య పరిస్థితిని నమోదు చేసారు. ఉచితంగా మందులను అందించారు. తొలుత సర్పంచ్ ఏపూరి భానుదీపిక రాంబాబు అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో సీహెచ్ పద్మావతి దేవి హాజరయ్యారు. కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లను అందించారు. భీమడోలు ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎంపీటీసీలు దాసరి విజయభాను, ఆజామ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి శ్రీను, ఈవోఆర్‌డీ సుందరి, వైద్యులు అపర్ణ, కల్యాణి, ప్రత్యేక వైద్యులు, ఎంపీహెచ్ఈవో కిషోర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా ఆరోగ్య సురక్ష

గణపవరం: పేదల ఆరోగ్యాన్ని భద్రత కల్పించడానికే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రభుత్వం నిర్వహిస్తోందని గణపవరం జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి అన్నారు. శుక్రవారం గణపవరం మండలం వల్లూరులో వల్లూరు, వాకపల్లి, వీరేశ్వరపురానికి సంబంధించి ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె మూడు గ్రామాల సర్పంచ్‌లతో కలిసి ప్రారంభించారు. వల్లూరు, వాకపల్లి, వీరేశ్వరపురం గ్రామాల సర్పంచ్‌లు ముచ్చర్ల వేణు, అడబాల రవిశంకర్, ఆదిమూలం శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు పుల్లేటి నాగరాజు, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, పీహెచ్‌సీ సీహెచ్‌వో జాలాది విల్సన్, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈశిబిరంలో 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వంద మందికి కంటి పరీక్షలు చేశారు.



పెదవేగి : చక్రాయిగూడెంలో మందుల కిట్‌ను అందజేస్తున్న ఎంపీపీ, సర్పంచ్‌లు



ఉంగుటూరు: నారాయణపురంలో జగనన్న ఆరోగ్య సురక్షలో మందులు అందజేస్తున్న ఎంపీపీ ఘంటా శ్రీలక్ష్మి, మరడ మంగరావు



పెదపాడు: వసంతవాడలో వైద్యులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

సంక్షేమ పథకాలతో పేద కుటుంబాల్లో వెలుగు



భీమడోలు: పాతూరులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



దెందులూరు: సీతంపేటలో పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- పాతూరులో గడపగడపకు మన ప్రభుత్వం

భీమడోలు: రాష్ట్ర చరిత్రలోనే మునుపెన్నడూ లేని సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సూరప్పగూడెం పంచాయతీ శివారు పాతూరులో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో 206 రోజైన శుక్రవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. గ్రామంలోని మహిళలు, నాయకులు, పార్టీ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నర ఏళ్లలో గడప గడపకూ జరిగిన సంక్షేమ లబ్ధిని వాసుబాబు ప్రజలకు వివరిస్తూ వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకు వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెజ్జు బాలాజీ నాయుడు, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల సాగు సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు వెజ్జు అన్నవరం, నాయకులు సింగలూరి సుభాష్, వెజ్జు రామదుర్గారావు, కాళ్ల రాము, గౌతు రఘునాయకులు, వెజ్జు గణేష్‌బాబు, ఎం.శ్రీనివాస్, ఎస్.శ్రీనివాసరావు, షేక్ భాషా, సర్పంచులు దాయం సుజాత ప్రసాద్, ఏపూరి భానుదీపిక రాంబాబు, మానుకొండ నాగేశ్వరరావు, గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, ఎంపీటీసీలు ఈజామ్, గంటా శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు, అధికారులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు పరిష్కారం

తాగునీటి సమస్య తీర్చడమే జల జీవన్ మిషన్ లక్ష్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సూరప్పగూడెం పంచాయతీ శివారు పాతూరులో శుక్రవారం సాయంత్రం పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం చేసారు. జల జీవన్ మిషన్ ద్వారా గ్రామంలోని రూ.40లక్షలతో నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్, పైపులైన్‌ను, జాతీయ ఉపాధి హామీ పథకం, మండల పరిషత్ నిధులు రూ.11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఈ నాలుగున్నర ఏళ్లలో సుమారు రూ.2 కోట్ల విలువ చేసే పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. గ్రామంలోని అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేస్తున్న సర్పంచ్ వెజ్జు బాలాజీ నాయుడు, ఇతరు నాయకులను ఆయన అభినందించారు.

ఫ్లైఓవర్, రోడ్డు, వాటర్ ప్లాంట్ నిర్మాణానికి కృషి

దెందులూరు: సీతంపేట పంచాయతీ పరిధిలోని గ్రామస్తులకు ప్రధాన సమస్యగా ఉన్న ఫ్లై ఓవర్ నిర్మాణంతో పాటు గ్రామానికి కలిపే రోడ్డు, ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేస్తానని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం సీతంపేటలో సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు, పార్టీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), ఎంపీటీసీ పులవర్తి వరమణి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత నాలుగేళ్లల్లో చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటిలో లబ్ధిదారులకు వివరించారు. ప్రతి ఇంట్లో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి సీతంపేట గ్రామం కొఠారు కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకుని మద్దతు నిచ్చిన విషయాన్ని తాము ఎన్నటికీ మరువలేమన్నారు. సీతంపేట పంచాయితీ ప్రజలకు అత్యంత ప్రాధాన్యతగా ఉన్న ఫ్లైఓవర్ నిర్మాణం, గ్రామంలోకి రోడ్డు, ఆర్వో వాటర్ ప్లాంట్‌ను నిర్మిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని బలపరిచి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, వైఎస్సార్ సీపీ ఏలూరు పార్లమెంటరీ కార్యదర్శి పులవర్తి సంతోష్, నాయకులు ఉదయ్ భాస్కర్, సత్తిబాబు, అధికారులు, గృహసారథులు, వలంటీర్లు, సీతంపేట, కొమిరేపల్లి గ్రామస్తులు ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు కొప్పాక విద్యార్థుల ఎంపిక



ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పీడీని అభినందిస్తున్న హెచ్‌ఎం శైలజ

పెదవేగి : ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు కొప్పాక విద్యార్థుల ఎంపిక కావడంపై హెచ్‌ఎం ఆర్ శైలజ హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 12న తణుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ ఆటల పోటీల్లో కొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని త్రోబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు అండర్-17 బాలుర విభాగంలో జే యశ్వంత్‌కుమార్, ఎస్ సందీప్, అండర్-17 బాలికల విభాగంలో ఎన్ లక్ష్మీచరణ్య, అండర్-14 బాలుర విభాగంలో పి తరుణ్ శ్రీరామ్, ఈ బాలమణికంఠ ఎంపికయ్యారు. విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పీడీ ఎం శ్రీనివాస్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ శైలజ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

వైఎస్సార్ సీపీలోకి చేరిక



కొండలరావుపాలెంలో కొఠారు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

పెదవేగి : రాష్ట్రంలో సుభిక్ష పాలనను చూసి ఆకర్షితులైన టీడీపీ వర్గీయులు వైఎస్సార్ సీపీలోకి భారీగా తరలివచ్చారు. ఈ మేరకు పెదవేగి మండలం కొండలరావుపాలెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ ఏపీ ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాభివృద్ధికి, దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పెదవేగి మండలం రామసింగవరానికి చెందిన మండల తెలుగు యువత అధ్యక్షుడు సిద్దాల శ్రీనివాసరావు, పలువురు టీడీపీ నాయకులు కొఠారు రామచంద్రరావు, సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా రామచంద్రరావు పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు రాచపల్లి గంగాధరావు, సీతాల దాసు, వెన్నవల్లి రవి, జిల్లా నాగరాజు, ఆళ్ల బాబీ, బుద్దాల శ్రీను, బుద్దాల మోహన్‌రావు పాల్గొన్నారు.

మార్చ్ ఫాస్ట్‌లో సత్తా చాటిన దంత వైద్య విద్యార్థులు



మార్చ్‌ఫాస్ట్‌లో ప్రథమ స్థానం సాధించిన దంత వైద్య విద్యార్థులు

పెదవేగి : యూనివర్సిటీ స్థాయి పోటీల్లో సెయింట్ జోసెఫ్ దంత కళాశాల వైద్య విద్యార్థులు సత్తా చాటి ప్రథమస్థానం సాధించడం సంతోషాన్ని కలిగించిందని కరస్పాండెంట్, సెక్రటరీ ఫాదర్ జి మోజెస్ అన్నారు. డాక్టర్ వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 23వ అంతర్ కళాశాలల ఆటల పోటీలు రాజమహేంద్రవరం జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో పెదవేగి మండలం దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాల క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌లో ప్రథమ స్థానం సాధించారు. క్రీడాకారులను కరస్పాండెంట్, సెక్రటరీ ఫాదర్ జి మోజెస్, ప్రిన్సిపాల్ ఎన్ స్లీవరాజు, అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫిలిక్స్, ఫాదర్ ధర్మరాజు, ఫిజికల్ డైరెక్టర్ నిట్టా నల్లయ్య అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే కొఠారు పరామర్శ

పెదపాడు: మండలంలోని పాతపెదపాడుకు చెందిన వలంటీర్ శ్రావణి భర్త మల్లంపల్లి రాము ఇటీవల గుండెపోటుతో మరణించడంతో ఆమె కుటుంబాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ శుక్రవారం పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్‌కు ఉద్యోగం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ చైర్మన్‌ను కోరారు. పెదపాడు బ్లళ్లరేవుతూము సెంటర్‌లో మెకానిక్ పనిచేస్తున్న సింహాచలం గుండెపోటులో మరణించడంతో ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, సర్పంచ్ కొత్తూరి జీవనకుమారి, మండల ఉపాధ్యక్షురాలు రెడ్డి స్వర్ణకుమారి ఎంపీటీసీ కర్రె మరియమ్మ, చేపేని కృష్ణ, కొత్తూరి విమలరావు, రెల్ల రమణ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశంలోనే గొప్ప పథకం

దెందులూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశంలోనే గొప్ప పథకమని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. శుక్రవారం రామారావుగూడెంలో సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్ పార్టీ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, ఉపసర్పంచ్ కస్సే శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 8 విభాగాల్లో 518 మందికి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, డీఎల్‌పీఓ లక్ష్మి, తహసీల్దార్ నాంచారయ్య, ముప్పవరం సర్పంచ్ మెండెం సంతోష్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు తేరం ప్రసాద్ తదితరులున్నారు.

క్రొవ్విడిలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం

నిడమర్రు: క్రొవ్విడి గ్రామంలో ఇటీవల పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు శుక్రవారం ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.9 లక్షల అంచనా వ్యయంతో క్రొవ్విడి గ్రామ రక్షిత మంచినీటి పథకం వద్ద నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం భక్తుల విరాళంతో ఆధునీకరించిన శ్రీ గోకర్ణేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి పనులను, గడపగడపకు మన ప్రభుత్వం నిధుల నుంచి రూ.5 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ శ్మశాన వాటికి ప్రహరీని ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

భీమడోలు: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా గాయత్రీ బ్రాహ్మణ సేవా సమితి ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి కాశీబొట్ల పార్వతీశ్వర శర్మ అన్నారు. జిల్లా గాయత్రీ బ్రాహ్మణ సేవా సమితి, సీస్ బ్రెటైర్ ఫౌండేషన్, సంస్కార్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని పోలసానిపల్లి, భీమడోలు, పూళ్ల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు చెందిన 380 మంది విద్యార్థులకు కలర్ పెన్సిళ్లు, డ్రాయింగ్ బుక్స్‌తో పాటు అభ్యసన సామగ్రిని ఉచితంగా అందజేసారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పార్వతీశ్వర శర్మ, సేవా సమితి ప్రతినిధులు మిర్తిపాటి గున్నేశ్వరరావు, భోగరాజు జోగేశ్వరరావు, పీఎల్ సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజన ప్లేట్ల వితరణ

దెందులూరు: గోపన్నపాలెం ఉన్నత పాఠశాలలో ఏనుగు ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుమారులు లోకేష్, హేమసాగర్ విద్యార్థులకు 150 భోజన ప్లేట్లు శుక్రవారం అందించారు. గోపన్నపాలెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ ఎం.మనోహర్, పేరెంట్ కమిటీ చైర్మన్ నాగమణి, తెలుగు ఉపాధ్యాయుల మాసగిరి శ్రీనివాస పాఠశాల సిబ్బంది దాతలను అభినందించారు.